సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తున్నామని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని వినాయకనగర్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో రూ.23లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. భూగర్భ డ్రైనేజీ పనులు, తాగునీటి పైప్‌లైన్ పనులు పూర్తయిన ప్రాంతాలలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భరత్‌నగర్‌లో అభివృద్ధి పనులు చేయాలి



భరత్‌నగర్ సమస్యలను జడ్సీకి వివరిస్తున్న కాంగ్రెస్ నేత బండి రమేష్

ఫతేనగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పనులను వెంటనే ప్రారంభించాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్ అధికారులను కోరారు. బుధవారం ఉదయం భరత్‌నగర్ కాలనీ వాసులతో కలిసి కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్‌చౌహాను కలిసి సమస్యలను వివరించారు. గూడ్స్‌షెడ్ రోడ్డు కమాన్ నుంచి మార్కెట్ రోడ్డు ప్రధాన ద్వారం వరకు రోడ్డు విస్తరణ, పోచమ్మ ఆలయ ప్రాంగణంలో మల్టీలెవల్ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం ప్రణాళిక రూపొందించాలని కోరారు. దీనిపై స్పందించిన జడ్సీ గురువారం ఉదయం భరత్‌నగర్‌లో పర్యటించి అక్కడి పరిస్థితిని పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, వేణు, లక్ష్మయ్య, పుష్పారెడ్డి, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

కారు, బైక్‌ను ఢీకొన్న గూడ్స్ వాహనం

● ఒకరికి గాయాలు.. క్షేమంగా బయటపడ్డ దంపతులు



ప్రమాదానికి గురైన వాహనాలు, గుమిగూడిన స్థానికులు

దుండిగల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపల్ గండిమైసమ్మ చౌరస్తా సమీపంలోని శ్రీరాంనగర్ కాలనీలో గల హెచ్‌పీ పెట్రోల్‌బంక్ మూలమలుపు వద్ద వేగంగా దూసుకువచ్చిన మహీంద్ర గూడ్స్ వాహనం అదుపు తప్పి ముందు వెళ్తున్న కారు, బైక్‌లను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న గోవర్ధన్ అనే వ్యక్తి గాయపడగా, కారులో మల్లారెడ్డి ఆస్పత్రికి చికిత్స కోసం వెళ్తున్న దంపతులు తృటిలో క్షేమంగా బయటపడ్డారు. దుండిగల్ పోలీసుల కథనం ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో సిరిసిల్ల జిల్లాకు చెందిన వేముల భాస్కర్ దంపతులు కారును అద్దెకు తీసుకుని మల్లారెడ్డి ఆస్పత్రికి వస్తున్నారు. మార్గం మధ్యలో హెచ్‌పీ పెట్రోల్ బంక్ ముందు ఎడమవైపు వెనుక నుంచి వేగంగా వచ్చిన మహీంద్రా గూడ్స్ వాహనం అదుపు తప్పి కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు రివర్స్ తిరిగి చెట్లలోకి దూసుకెళ్లింది. అదే సమయంలో బైక్‌లో పెట్రోల్ పోయించుకొనేందుకు వస్తున్న దుండిగల్‌కు చెందిన గోవర్ధన్‌ను వ్యాన్ ఢీకొట్టింది. ఈప్రమాదంలో గోవర్ధన్‌కు స్వల్ప గాయాలు కాగా, కారులో వెళ్తున్న దంపతులు తృటిలో క్షేమంగా ప్రమాదం నుంచి బయటపడ్డారు. స్థానికులు 108కు సమాచారమివ్వగా గోవర్ధన్‌ను ఆస్పత్రికి తరలించారు. దుండిగల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పీఎస్‌కు తరలించగా, డ్రైవర్ పరారీలో ఉన్నాడు. ఈప్రమాదంతో రోడ్డుకు ఇరువైపులా కిలో మీటర్ మేర గంట పాటు ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైర్లు వేలాడుతున్నాయ్..!

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లు వేలాడుతున్నాయి. ఇటీవల కట్‌చేసి వదిలేయడంతో వాటిని సరిచేసే వారే కరువయ్యారు. దీంతో కేపీహెచ్‌బీ రమ్య గ్రౌండ్, ఎల్‌ఐజీ బ్లాక్స్ వైపు స్తంభాలకు గుట్టలుగుట్టలుగా వైర్లు ఉన్నాయి. నగరంలో చాలా చోట్ల విద్యుత్‌శాఖ అధికారులు తొలగించినా ఇక్కడ మాత్రం నామమంత్రంగా తొలగింపు పనులు చేపట్టారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



రమ్య గ్రౌండ్ ప్రవేశద్వారం పక్కన స్తంభానికి చుట్టిన తీగలు



ఎల్‌ఐజీ బ్లాక్స్ వైపు ఇలా..

దొంగ అరెస్టు.. బంగారం స్వాధీనం

గాజులరామారం, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): దొంగిలించిన సొత్తును విక్రయించేందుకు యత్నిస్తున్న పాత నేరస్తుడిని సూరారం పోలీసులు పట్టుకుని సొత్తును స్వాధీనం చేసుకున్నారు. బుధవారం సూరారం పోలీస్ స్టేషన్‌లో మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం కాలనీకి చెందిన అంబటి విజయ్‌కుమార్ (22) ఈనెల 4న సూరారం మార్కెట్ రోడ్డులోని దుర్గామాత ఆలయం వద్ద ఉండే కోట అనిల్ కుమార్ ఇంట్లోకి వెళ్లి బంగారం నగలు దొంగిలించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించారు. బుధవారం సూరారం ఓం జెండా ప్రాంతంలో దొంగిలించిన సొమ్మును అమ్మడానికి ప్రయత్నిస్తున్న విజయ్‌కుమార్‌ను పోలీసులు పట్టుకున్నారు. అతడి వద్ద ఉన్న కవర్‌ను తెరిచి చూడగా, అందులో 5 తులాల 5 గ్రాముల బంగారం ఉంది. పోలీసులు దానిని స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్టు చేశారు.

ఓపెన్ జిమ్‌లో ధ్వంసమైన పరికరాలు





పాడైపోయిన జిమ్ పరికరాలు

అల్లాపూర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్ పార్కులోని ఓపెన్ జిమ్‌లో ఫిట్‌నెస్ పరికరాలు పాడైపోయాయి. షోల్డర్ ప్రెస్, లెగ్ ప్రెస్ తదితర పరికరాలు ఉపయోగించేందుకు వీలు లేకుండా పోయాయి. నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని జిమ్‌కు వచ్చే యువకులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరికరాలకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.



చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ బాబూరావు తదితరులు



గౌతమీనగర్ దోభీ ఘాట్ వద్ద ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించిన కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి తదితరులు



ఆల్విన్‌కాలనీలోని తన కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

వీర వనితకు ఘన నివాళి

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర ఎనలేనిదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం బాలాజీనగర్‌లో ఆమె విగ్రహానికి మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావుతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజాం ప్రభుత్వ భూస్వాముల అరాచకాలకు ఎదురొడ్డి వేలాది ఎకరాలు రైతులకు చెందే విధంగా చేశారన్నారు. మహిళా శక్తి, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటం భావితరాలకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ఎస్సీ బీసీ వర్గాల ప్రజలకు పోరాట స్ఫూర్తిని కలిగించిందన్నారు.

గౌతమీనగర్‌లో..

బాలానగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట పటిమను తెలంగాణ ప్రజలు మర్చిపోరని కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఈదమ్మ రజక సంఘం ఆధ్వర్యంలో గౌతమీనగర్ దోబీ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మందడి సుధాకర్‌రెడ్డి, ఈదమ్మ రజక సంఘం అధ్యక్షుడు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీలో..

హైదర్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నాయకులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, లింగం, సత్తయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.



వివేకానందనగర్ ఈనాడు కాలనీలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ రంగారావు

వివేకానందనగర్‌లో..

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వివేకానందనగర్ డివిజన్ ఈనాడు కాలనీలో మాజీ కార్పొరేటర్ రంగారావు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలమ్మ పోరాట పటిమను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో పలురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ ఐదు, ఆరు, తొమ్మిదో ఫేజ్‌లు, వసంతనగర్, వార్డు ఆఫీస్ మరమ్మతు పనులకు బుధవారం కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో డివిజన్‌ను అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల పనులు వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేసేలా చూస్తామని ప్రజలకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, యర్రా నాగేశ్వరరావు, విజయ్‌కుమార్ చౌదరి, పాతూరి గోపి, నారాయణరాజు, గంగూరి శ్రీనివాసరావు, గౌరవరపు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 23, వంకాయ 28, బెండకాయ 37, పచ్చి మిర్చి 40, బజ్జి మిర్చి 45, కాకరకాయ 32, బీరకాయ 45, క్యాబేజీ 15, బీన్స్ 45, క్యారెట్ 43, గోబి పువ్వు 25, దొండకాయ 40, చిక్కుడుకాయ 55, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 25, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 6-8, పచ్చిబఠాణీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆకాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

బస్టాపుల్లో ఆగని బస్సులు.. ప్రయాణికుల ఇబ్బందులు

బాలానగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ ప్రాంతంలోని బస్ షెల్టర్లు తాగుబోతులు, బిచ్చగాళ్లు, అక్రమ పార్కింగ్‌లకు అడ్డాగా మారాయి. షెల్టర్ల వద్ద బస్సులు ఆగకపోవడంతో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించినవి నిరుపయోగంగా మారాయి. బస్టాపుల వద్ద బస్సులు ఆగకపోవడంతో ప్రయాణికులు ఎండకు ఎండుతూ వానకు తడుస్తున్నారు. కొన్నిచోట్ల బస్టాపులు ఉన్నా బస్ షెల్టర్లు లేవు. బస్సులు ఆగని షెల్టర్ల వద్ద ఆకతాయిలకు, బిచ్చగాళ్లకు అడ్డాగా మారి దుర్భరంగా తయారవుతున్నాయి. ఏదో పనిమీద జిల్లాల నుంచి నగరానికి వచ్చే కొత్త వారికి బస్టాపుల విషయం తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ఆగని బస్టాపుల వద్ద గంటల తరబడి నిలబడి సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. మరికొందరు బస్టాపుల్లో నిల్చొని ఆగకుండా వెళుతున్న బస్సుల వెంట పరుగులు తీస్తూ అదుపుతప్పి పడిపోతూ గాయాలపాలవుతున్నారు. ఇంత జరుగుతున్నా జీహెచ్ఎంసీ, ఆర్టీసీ అధికారులకు చీమకుట్టినట్లైనా లేకపోవడంతో ప్రయాణికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా మండల రెవెన్యూ కార్యాలయం పక్కన ఉన్న బస్టాపులో మద్యంప్రియులు



మ్యాన్‌హోల్ చుట్టూ ఉన్న బండరాళ్లను చూపుతున్న కాలనీవాసులు

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం

కూకట్‌పల్లి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కోట్లాది రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయి. నాణ్యతకు తిలోదకాలు ఇస్తూ పనులు చేపడుతున్నారని కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలోని సీ బ్లాక్‌లో రోడ్డు పనులను ఇంజనీరింగ్ అధికారులు ప్రారంభించారు. ఇప్పటికే డ్రైనేజీ పైప్‌లైన్ పనులు కూడా పూర్తి చేశారు. అయితే మ్యాన్‌హోల్ నిర్మాణం సరిగా చేపట్టలేదని, అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఒకటి రెండు రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఏఈ ప్రసన్న పేర్కొన్నారు. పనులు జరిగే సమయంలో కాలనీవాసులకు ఇబ్బందులు కలుగకుండా చూస్తామని ఆమె వెల్లడించారు.



ఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కోదండరాం

ఎల్లయ్య సేవలు చిరస్మరణీయం

● ప్రొఫెసర్ కోదండరాం

భెల్‌కాలనీ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ప్రభుత్వ రంగ సంస్థల జేఏసీకి సారథ్య వహించిన ఉద్యమకారుడు ఎల్లయ్య సేవలు చిరస్మరణీయని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఎంఐజీకాలనీలోని ఎల్లయ్య నివాసంలో ఆయన కుటుంబ సభ్యులను కలిసి సంతాపం వ్యక్తం చేశారు. పరిశ్రమ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూనే కార్మికుల హక్కుల కోసం పోరాటం సాగించిన కార్మిక నేత ఎల్లయ్య సాధించిన విజయాలు కార్మికులు ఎన్నటికీ మరువరన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పీఎస్‌యూ జేఏసీకి సారధిగా నిలిచి, ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. కార్మికులు ఎల్లయ్యను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.

రూ.25 లక్షలతో ఉడాయించిన క్యాబ్ డ్రైవర్

బాలానగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ సిటీ యూనియన్ బ్యాంకు మెయిన్ బ్రాంచి నుంచి బాలానగర్ బ్రాంచ్ సిబ్బంది డబ్బులు తెస్తుండగా క్యాబ్ డ్రైవర్ డబ్బుపెట్టెతో ఉడాయించాడు. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ సిటీ యూనియన్ బ్యాంకుకు చెందిన క్లర్క్ నర్సింగ్‌రావు, సెక్యూరిటీ గార్డు నాగేశ్వర్ డబ్బులు తెచ్చేందుకు బుధవారం మధ్యాహ్నం సికింద్రాబాద్ మెయిన్ బ్రాంచికి వెళ్లారు. బ్యాంకు నుంచి రూ.25లక్షల నగదు తీసుకుని బాలానగర్ బ్రాంచ్ వరకు టీఎస్10 యూబీ 4911 నంబరు గల క్యాబ్‌లో వచ్చారు. అయితే బాలానగర్ చేరుకున్న తర్వాత క్యాబ్ డ్రైవర్‌కు డబ్బులు ఇస్తుండగా అతడు డబ్బుపెట్టెతో ఉడాయించాడు. డబ్బుతో ఉడాయించిన క్యాబ్ డ్రైవర్‌ను బ్యాంకు సెక్యూరిటీ గార్డు నాగేశ్వర్ ఆటోలో బోయినపల్లి వరకు వెంబడించాడు. ఆ తర్వాత కారు కనిపించలేదు. బ్రాంచి మేనేజర్ సందీప్ బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు..

బాలానగర్ బీబీఆర్ పక్కనున్న భారత్ లాడ్జ్ పక్క సందుగుండా నవజీవన్‌నగర్ వైపు కారు వెళ్లిందని, అక్కడి నుంచి బాలానగర్ మెయిన్ రోడ్డు వైపు వచ్చినట్లు సీసీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు గుర్తించారు. కారు నంబరు ప్రకారం క్యాబ్ డ్రైవర్ ఉస్మాన్ అలీ అని తేలినట్లు తెలిసింది. డ్రైవర్‌కు గతంలో నేర చరిత్ర ఉన్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసిన బాలానగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని పట్టుకునేందుకు సీసీఎస్, ఎస్‌వోటీ పోలీసులు కూడా గాలిస్తున్నట్లు సమాచారం.

ఆలయాల్లో సంకట హర చతుర్థి పూజలు

చందానగర్, సెప్టెంబరు 10: సంకట హర చతుర్థి సందర్భంగా బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని పలు దేవాలయాల్లో భక్తులు విశేష పూజలు చేశారు. పీజేఆర్ ఎన్‌క్లేవ్ అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలోని విజయ గణపతి స్వామికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమం నిర్వహించారు. సాయంత్రం అయ్యప్పస్వామికి విశేష పూజలు చేశారు. శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి దేవాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారికి పూజలు చేసి సిద్ధి,బుద్ధి సమేత లక్ష్మీగణపతిస్వామికి ఘనంగా కల్యాణం చేశారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.



పుష్పాలంకరణలో దర్శనమిచ్చిన లక్ష్మీగణపతిస్వామి

యూసీడీ అధికారుల సమాచారం

మీ కోసం..

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో యూసీడీ (అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్) అధికారులను మూసాపేట్‌లోని వారి కార్యాలయాల్లో కలవొచ్చు. మహిళాభివృద్ధి కోసం ఇక్కడి ప్రాజెక్టు అధికారులు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు పనిచేస్తారు. కొత్తగా మహిళా సంఘాలను ఏర్పాటు చేసుకోవాలన్నా, ఇందిరమ్మ క్యాంటీన్లు, స్వయం ఉపాధి కోసం లోన్లు, మహిళల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న, చేయబోయే పథకాల గురించి అడిగి తెలుసుకోవచ్చు. సీవో (కమ్యూనిటీ ఆర్గనైజర్లు) సంబంధిత జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారు.

కూకట్‌పల్లి సర్కిల్..	
ప్రాజెక్టు ఆఫీసర్, భోగీశ్వర్లు	9154299633
ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్, మహిపాల్‌రెడ్డి, సీవో	9959447333
బాలానగర్ డివిజన్, మహిపాల్‌రెడ్డి, సీవో	9959447333
కూకట్‌పల్లి డివిజన్, సుజాత, సీవో	9949039532
వివేకానందనగర్ డివిజన్, పాపన్న గౌడ్, సీవో	9182499400
హైదర్‌నగర్ డివిజన్, ముస్తఫా, సీవో	9908575955
ఆల్విన్‌కాలనీ డివిజన్, ముస్తఫా, సీవో	9908575955
మూసాపేట్ సర్కిల్..	
ప్రాజెక్టు ఆఫీసర్, జంధ్యాల ఉమా	9885476219
కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్, ఎన్.కిషోర్ కుమార్, సీవో	9966456202
అల్లాపూర్ డివిజన్, ఎన్.కిషోర్ కుమార్, సీవో	9966456202
బాలాజీనగర్ డివిజన్, కె.మురళి, సీవో	8008494467
మూసాపేట్ డివిజన్, కె.మురళి, సీవో	8008494467
ఫతేనగర్ డివిజన్, సి. ఇందిరా, సీవో	9949137772

రైల్వే అండర్ బ్రిడ్జిలో నీటిని తొలగించాలి



పాపిరెడ్డికాలనీలో నిరసన ర్యాలీ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

చందానగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి డివిజన్ ఇన్‌చార్జి రవియాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని చందానగర్ ఎంఎంటీఎస్ రైల్వే అండర్ బ్రిడ్జి గత మూడు నెలల నుంచి వర్షం నీటితో నిండి ఉండడంతో రాకపోకలు నిలిచిపోయాయని, దీంతో పాపిరెడ్డినగర్, సందయ్యనగర్, సురభీకాలనీ, రాజీవ్ గృహకల్ప కాలనీలతో పాటు పరిసర ప్రాంతాల వాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం పలు కాలనీల ప్రజలతో కలిసి ఆయన నిరసన ర్యాలీ చేపట్టారు. లింగంపల్లి అండర్ బ్రిడ్జ్ నుంచి చందానగర్ ఎంఎంటీఎస్ రైల్వే అండర్ బ్రిడ్జ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రవియాదవ్ మాట్లాడుతూ.. రాకపోకల సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించేందుకే చందానగర్ అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేశారన్నారు. అండర్ బ్రిడ్జ్ నుంచి నీరు బయటికి వెళ్లేలా చేయడంలో అధికారులు విఫలమయ్యారని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు మాత్రం చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రనిధులు స్పందించి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. లేకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాపిరెడ్డినగర్, సందయ్యనగర్, సురభీకాలనీ వాసులు పాల్గొన్నారు.



ఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కోదండరాం

ఎల్లయ్య సేవలు చిరస్మరణీయం

● ప్రొఫెసర్ కోదండరాం

ఖేల్‌కాలనీ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ప్రభుత్వ రంగ సంస్థల జేఏసీకి సారథ్య వహించిన ఉద్యమకారుడు ఎల్లయ్య సేవలు చిరస్మరణీయని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఎంఐజీకాలనీలోని ఎల్లయ్య నివాసంలో ఆయన కుటుంబ సభ్యులను కలిసి సంతాపం వ్యక్తం చేశారు. పరిశ్రమ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూనే కార్మికుల హక్కుల కోసం పోరాటం సాగించిన కార్మిక నేత ఎల్లయ్య సాధించిన విజయాలు కార్మికులు ఎన్నటికీ మరువరన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పీఎస్‌యూ జేఏసీకి సారధిగా నిలిచి, ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. కార్మికులు ఎల్లయ్యను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.

ఆలయాల్లో సంకట హర చతుర్థి పూజలు

చందానగర్, సెప్టెంబరు 10: సంకట హర చతుర్థి సందర్భంగా బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని పలు దేవాలయల్లో భక్తులు విశేష పూజలు చేశారు. పీజేఆర్ ఎన్‌క్లేవ్ అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలోని విజయ గణపతి స్వామికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమం నిర్వహించారు. సాయంత్రం అయ్యప్పస్వామికి విశేష పూజలు చేశారు. శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి దేవాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారికి పూజలు చేసి సిద్ధి, బుద్ధి సమేత లక్ష్మీగణపతిస్వామికి ఘనంగా కల్యాణం చేశారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.



పుష్పాలంకరణలో దర్శనమిచ్చిన లక్ష్మీగణపతిస్వామి



తవ్వి వదిలేసిన రోడ్డు

తవ్వారు సరే.. పనులెప్పుడు?

చందానగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): అధికారుల నిర్లక్ష్యం వాహనదారులకు శాపంగా మారింది. వరదనీటి కాలువ నిర్మాణం, మంజీర పైప్‌లైన్ పునరుద్ధరణ కోసం మియాపూర్ డివిజన్ ఎంఏ నగర్ నుంచి దీప్తిశ్రీనగర్ వెళ్లే రహదారి మలుపులో రెండు నెలల క్రితం గుంతలు తవ్వి నిర్మాణ పనులు చేయలేదు. దీంతో ఎంఏ నగర్ నుంచి చందానగర్, దీప్తిశ్రీనగర్ వరకు రావాలంటే బొల్లారం చౌరస్తా, ఆల్విన్ చౌరస్తా నుంచి రావాల్సి వస్తుంది. 5 నిమిషాలు పట్టే ప్రయాణ సమయానికి 45నిమిషాలు పడుతుంది. తవ్విన వెంటనే పనులు చేపట్టి ఉంటే సమస్య ఉండేదికాదు. నెలల తరబడి పనులు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ ఐదు, ఆరు, తొమ్మిదో ఫేజ్‌లు, వసంతనగర్, వార్డు ఆఫీస్ మరమ్మతు పనులకు బుధవారం కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో డివిజన్‌ను అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల పనులు వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేసేలా చూస్తామని ప్రజలకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, యర్రా నాగేశ్వరరావు, విజయ్‌కుమార్ చౌదరి, పాతూరి గోపి, నారాయణరాజు, గంగూరి శ్రీనివాసరావు, గౌరవరపు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



భరత్‌నగర్ సమస్యలను జడ్సీకి వివరిస్తున్న కాంగ్రెస్ నేత బండి రమేష్

భరత్‌నగర్‌లో అభివృద్ధి పనులు చేయాలి

ఫతేనగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పనులను వెంటనే ప్రారంభించాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్ అధికారులను కోరారు. బుధవారం ఉదయం భరత్‌నగర్ కాలనీ వాసులతో కలిసి కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్‌చౌహాను కలిసి సమస్యలను వివరించారు. గూడ్స్‌షెడ్ రోడ్డు కమాన్ నుంచి మార్కెట్ రోడ్డు ప్రధాన ద్వారం వరకు రోడ్డు విస్తరణ, పోచమ్మ ఆలయ ప్రాంగణంలో మల్టీలెవల్ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం ప్రణాళిక రూపొందించాలని కోరారు. దీనిపై స్పందించిన జడ్సీ గురువారం ఉదయం భరత్‌నగర్‌లో పర్యటించి అక్కడి పరిస్థితిని పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, వేణు, లక్ష్మయ్య, పుష్పారెడ్డి, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్



వివేకానందనగర్ ఈనాడు కాలనీలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ రంగారావు



శేరిలింగంపల్లిలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

వీర వనితకు ఘన నివాళి

చందానగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన వర్గాల స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. ఈశ్వర రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం చందానగర్ డివిజన్ శివాజీనగర్ కాలనీలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు విరేశంగౌడ్, రవి యాదవ్, గోపాల్‌యాదవ్, కాలనీవాసులు రాములు, పరశురాములు, భేమేష్, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీలో..

హైదర్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నాయకులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, లింగం, సత్తయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

వివేకానందనగర్‌లో..

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వివేకానందనగర్ డివిజన్ ఈనాడు కాలనీలో మాజీ కార్పొరేటర్ రంగారావు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలమ్మ పోరాట పటిమను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో పలురు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆల్విన్‌కాలనీలోని తన కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

సీపీఎం ఆధ్వర్యంలో..

గచ్చిబౌలి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి గ్రామ డెవలప్‌మెంట్ కమిటీ సీపీఎం ఆధ్వర్యంలో కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం రంగారెడ్డి జిల్లా నాయకులు కొంగరి కృష్ణ జగదీష్ నాయకులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం కొంగు నడుముకు చుట్టి, చేత కొడవలి పట్టి దొరలకు భయాన్ని పుట్టిన ధీరవనితి ఐలమ్మ అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మల్లేష్‌గౌడ్, బాలేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ బాబూరావు తదితరులు

బాలాజీనగర్‌లో..

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర ఎనలేనిదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం బాలాజీనగర్‌లో ఆమె విగ్రహానికి మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావుతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజాం ప్రభుత్వ భూస్వాముల అరాచకాలకు ఎదురొడ్డి వేలాది ఎకరాలు రైతులకు చెందే విధంగా చేశారన్నారు. మహిళా శక్తి, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటం భావితరాలకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ఎస్సీ, బీసీ వర్గాల ప్రజలకు పోరాట స్ఫూర్తిని కలిగించిందన్నారు.

అధ్వానంగా డ్రైనేజీ వ్యవస్థ

- ఖేల్ ఎంఐజీకాలనీలో పూడుకుపోయిన నాలాలు
- రోడ్డుపై పారుతున్న మురుగు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

ఖేల్‌కాలనీ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): అధికారులు పర్యవేక్షణ లోపం, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మురుగునీరు రోడ్లపై ఏరులైపారుతోంది. మురుగు నీటి నుంచి వచ్చే దుర్వాసనను భరించలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఖేల్ ఎంఐజీకాలనీ మంజీరా రోడ్డుకు ఆనుకుని నిర్మించిన నాలా పూడుకుపోవడంతో డ్రైనేజీ నీరు రోడ్డుపై పారుతోంది. నాలాలు, మ్యాన్‌హోళ్లలో పూడికతీతలు చేపట్టకపోవడంతో వ్యర్థాలతో నిండిపోయాయి. దీంతో గత నెలరోజులుగా డ్రైనేజీ నీరు రోడ్డుపై పారుతోంది. మురుగునీరు పారుతుండటంతో తీవ్ర దుర్వాస వస్తుంది. డ్రైనేజీ నీరు లోతట్టు ప్రాంతాల్లో చేరి నిలిచిపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. సమస్యపై ఫిర్యాదు చేసినా అధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి స్పందన లేకపోవడంతో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గం నుంచి రాకపోకలు సాగించాలంటేనే భయంగా ఉందని, నిత్యం మురుగు పారుతుండడంతో పాదచారులు నడవలేని పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



నాలా నుంచి రోడ్డుపైకివస్తున్న మురుగు నీరు



రోడ్డుపై నిలిచిపోయిన మురుగు నీరు

నిలువెత్తు మానవత్వపు సంతకం సినారె సాహిత్యం

● ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు

రాయదుర్గం, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలుగు సాహిత్యంలో నిలువెత్తు మానవత్వపు సంతకం సినారె సాహిత్యమని హెచ్‌సీయూ తెలుగుశాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అన్నారు. విశ్వనాథ కళాపీఠం, సిటీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సిటీ కళాశాలలో జ్ఞానపీఠ పురస్కార గ్రహీతల సాహిత్య సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు డాక్టర్ సి.నారాయణరెడ్డి జీవితం, సాహిత్యం గురించి మాట్లాడారు. అధ్యాపకుడు, కవి, పరిపాలనాధ్యక్షుడు సినారె అన్నారు. ఆయన రచనలు తెలుగు సాహిత్య చరిత్రలో ఒక సువర్ణాధ్యాయమని, ఆయన రచించిన విశ్వంభరకు జ్ఞానపీఠ్ పురస్కారం వచ్చిందన్నారు. ఇది సృష్టి ఆవిర్భావం నుంచి మానవుని అన్వేషణ అంతా శాస్త్రీయంగా వర్ణించిన కావ్యమని వివరించారు. ఐదు భాగాలుగా ఉన్న ఈ కావ్యంలో ప్రకృతిలోని పంచభూతాలను, మానవునిలోని పంచేంద్రియాల స్పందనను సమన్వయించిన ఒక అన్వేషణను తెలుపుతుందన్నారు. సుమారు 87 ఏళ్ల జీవించిన సినారె తన ప్రతీ పుట్టిన రోజుకి ఒక పుస్తకం ఆవిష్కరించే వారని, ఆయన 60 రచనలు పద్దెనిమిది సంపుటాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయన కవిత్వంలో తెలుగుదనం, మానవత్వం, అభివ్యక్తి వైవిధ్యం నిండివుంటాయని ఆచార్య దార్ల పేర్కొన్నారు. కార్యక్రమంలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య నిత్యానందరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్, తెలుగుశాఖ అధ్యక్షుడు కోయి కోటేశ్వరరావు, డాక్టర్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న దార్ల వెంకటేశ్వరరావు

పారిశుధ్య నిర్వహణ మెరుగుపడాలి

● జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని యూసుఫ్‌గూడ, ఎర్రగడ్డ, బోరబండ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో కమిషనర్ మాట్లాడారు. సమస్యలున్నాయా..? అని అడిగి తెలుసుకున్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో జీహెచ్‌ఎంసీ సిబ్బందికి సహకరించాలని కోరారు. రోడ్లపై చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణ ప్రభావంతంగా జరిగేలా పర్యవేక్షించాలన్నారు.



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్ కర్ణన్



నిందితుడి వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ శంకర్‌రెడ్డి

దొంగ అరెస్టు.. బంగారం స్వాధీనం

గాజులరామారం, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): దొంగిలించిన సొత్తును విక్రయించేందుకు యత్నిస్తున్న పాత నేరస్తుడిని సూరారం పోలీసులు పట్టుకుని సొత్తును స్వాధీనం చేసుకున్నారు. బుధవారం సూరారం పోలీస్ స్టేషన్‌లో మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం... సూరారం కాలనీకి చెందిన అంబటి విజయ్‌కుమార్ (22) ఈనెల 4వ తేదీన సూరారం మార్కెట్ రోడ్డులోని దుర్గామాత ఆలయం వద్ద ఉండే కోట అనిల్ కుమార్ ఇంటి తలుపులు తెరిచి ఉండగా గమనించాడు. ఆ ఇంట్లోకి వెళ్లి బంగారం నగలు ఉన్న బ్యాగును దొంగిలించాడు. బాధితుడు అజయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించారు. బుధవారం సూరారం ఓం జెండా ప్రాంతంలో దొంగిలించిన సొమ్మును అమ్మడానికి ప్రయత్నిస్తున్న విజయ్‌కుమార్‌ను పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. అతడి వద్ద ఉన్న కవర్‌ను తెరిచి చూడగా, అందులో 5 తులాల 5 గ్రాముల బంగారం ఉంది. పోలీసులు దానిని స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్టు చేశారు. కాగా, విజయ్‌కుమార్ 2017లో దుండిగల్ పీఎస్ పరిధిలో పలు సెల్‌ఫోన్ చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని ఏసీపీ తెలిపారు. ఈ సమావేశంలో సీఐ సుధీర్‌కృష్ణ, డీఐ సతీష్, ఎస్సైలు రాజు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జిలో నీటిని తొలగించండి

చందానగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని బీఆర్‌ఎస్ పార్టీ శేరిలింగంపల్లి డివిజన్ ఇన్‌చార్జి రవియాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని చందానగర్ ఎంఎంటీఎస్ రైల్వే అండర్ బ్రిడ్జి గత మూడు నెలల నుంచి వర్షం నీటితో నిండి ఉండడంతో రాకపోకలు నిలిచిపోయాయని, దీంతో పాపిరెడ్డినగర్, సందయ్యనగర్, సురభీకాలనీ, రాజీవ్‌గృహకల్ప కాలనీలతో పాటు పరిసర ప్రాంతాల వాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం పలు కాలనీల ప్రజలతో కలిసి ఆయన నిరసన ర్యాలీ చేపట్టారు. లింగంపల్లి అండర్ బ్రిడ్జ్ నుంచి చందానగర్ ఎంఎంటీఎస్ రైల్వే అండర్ బ్రిడ్జ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రవియాదవ్ మాట్లాడుతూ.. రాకపోకల సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించేందుకే చందానగర్ అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేశారన్నారు. అండర్ బ్రిడ్జ్ నుంచి నీరు బయటికి వెళ్లేలా చేయడంలో అధికారులు విఫలమయ్యారని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు మాత్రం చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రనిధులు స్పందించి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. లేకుంటే బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాపిరెడ్డినగర్, సందయ్యనగర్, సురభీకాలనీ వాసులు పాల్గొన్నారు.



పాపిరెడ్డికాలనీలో నిరసన ర్యాలీలో పాల్గొన్న బీఆర్‌ఎస్ శ్రేణులు, కాలనీవాసులు



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

బాలానగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తున్నామని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని వినాయకనగర్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో రూ.23లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. భూగర్భ డ్రైనేజీ పనులు, తాగునీటి పైప్‌లైన్ పనులు పూర్తయిన ప్రాంతాలలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రూ.25 లక్షలతో ఉడాయించిన క్యాబ్ డ్రైవర్

బాలానగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ సిటీ యూనియన్ బ్యాంకు మెయిన్ బ్రాంచి నుంచి బాలానగర్ బ్రాంచ్ సిబ్బంది డబ్బులు తెస్తుండగా క్యాబ్ డ్రైవర్ డబ్బుపెట్టెతో ఉడాయించాడు. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ సిటీ యూనియన్ బ్యాంకుకు చెందిన క్లర్క్ నర్సింగ్‌రావు, సెక్యూరిటీ గార్డు నాగేశ్వర్ డబ్బులు తెచ్చేందుకు బుధవారం మధ్యాహ్నం సికింద్రాబాద్ మెయిన్ బ్రాంచికి వెళ్లారు. బ్యాంకు నుంచి రూ.25లక్షల నగదు తీసుకుని బాలానగర్ బ్రాంచ్ వరకు టీఎస్10 యూబీ 4911 నంబరు గల క్యాబ్‌లో వచ్చారు. అయితే బాలానగర్ చేరుకున్న తర్వాత క్యాబ్ డ్రైవర్‌కు డబ్బులు ఇస్తుండగా అతడు డబ్బు పెట్టెతో ఉడాయించాడు. డబ్బుతో ఉడాయించిన క్యాబ్ డ్రైవర్‌ను బ్యాంకు సెక్యూరిటీ గార్డు నాగేశ్వర్ ఆటోలో బోయినపల్లి వరకు వెంబడించాడు. ఆ తర్వాత కారు కనిపించలేదు. బ్రాంచి మేనేజర్ సందీప్ బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు..

బాలానగర్ బీబీఆర్ పక్కనున్న భారత్ లాడ్జ్ పక్క సందుగుండా నవజీవన్‌నగర్ వైపు కారు వెళ్లిందని, అక్కడి నుంచి బాలానగర్ మెయిన్ రోడ్డు వైపు వచ్చినట్లు సీసీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు గుర్తించారు. కారు నంబరు ప్రకారం క్యాబ్ డ్రైవర్ ఉస్మాన్ అలీ అని తేలినట్లు తెలిసింది. డ్రైవర్‌కు గతంలో నేర చరిత్ర ఉన్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసిన బాలానగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని పట్టుకునేందుకు సీసీఎస్, ఎస్‌వోటీ పోలీసులు కూడా గాలిస్తున్నట్లు సమాచారం.



రమేష్ మంజుల్కర్‌ను శాలువాతో సత్కరిస్తున్న శ్రీశైలంగౌడ్

వడ్డెరల సంక్షేమానికి కృషి చేయాలి

● నూతన అధ్యక్షుడికి మాజీ ఎమ్మెల్యే కూన సూచన

షాపూర్‌నగర్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రమేష్ మంజుల్కర్‌ను బుధవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ సన్మానించారు. వడ్డెర సంఘం అధ్యక్షుడిగా నియమితులైన రమేష్ మంజుల్కర్ మాజీ ఎమ్మెల్యేను షాపూర్‌నగర్‌లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ అతడిని శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం కూన మాట్లాడుతూ, రాష్ట్రంలోని వడ్డెరుల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం పని చేయా లన్నారు. సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో గుంజ శ్రీనివాస్, పెద్ద తిమ్మయ్య, డాన్ శ్రీను, గోపాల్, హనుమయ్య, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఫొటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం సభ్యులు

ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడిగా రామకృష్ణారెడ్డి

షాపూర్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల జోన్ ఫొటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్ష ఎన్నికలు బుధవారం షాపూర్‌నగర్‌లోని పోచమ్మ గుడి వద్ద నిర్వహించారు. అధ్యక్ష పదవికి నలుగురు పోటీ చేయగా, వీరిలో అధిక సంఖ్యలో ఓట్లు సాధించి రామకృష్ణారెడ్డి గెలుపొందాడు. కార్యక్రమంలో హృదయ రాజు, సంఘం సభ్యులు రాజారెడ్డి, గణేష్, ఏడుకొండలు, శ్రీకుమార్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



బాపూనగర్ నుంచి శ్రీరాంనగర్ వెళ్లే రోడ్డులో పొంగుతున్న మ్యాన్‌హోల్

అరగంట వర్షం.. అంతా ఆగమాగం!

● పొంగిపొర్లిన డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు

● జలమయమైన రహదారులు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో బుధవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో వర్షం కురిసింది. పగలంతా ఎండతో ఉక్కపోతతో ఇబ్బంది పడ్డ ప్రజలు సాయంత్రం వర్షం వచ్చి వాతావరణం చల్లబడటంతో ఉక్కపోత నుంచి కాస్త ఉపశమనం పొందారు. అయితే, అరగంట మాత్రమే కురిసిన వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. పలు ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు పొంగి పొర్లి రోడ్డుపై నలుపు రంగు నీరు పారడంతో దుర్గంధం వెదజల్లింది. తెలంగాణ తల్లి విగ్రహం నుంచి శ్రీరాంనగర్ వెళ్లే బాపూనగర్ రోడ్డులో మ్యాన్‌హోళ్లు పొంగి పొర్లాయి. వాజ్‌పేయినగర్ నుంచి పద్మానగర్ రింగురోడ్డు వైపు వెళ్లే రోడ్డంతా జలమయం కావడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. చిరు వర్షానికి ఇలా రోడ్లు జలమయం కాకుండా పరిష్కార మార్గాలు చూపాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

పేట్‌బషీరాబాద్: కొంపల్లి, సుచిత్రా, జీడిమెట్ల తదితర ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం ఒక్క సారిగా వర్షం రావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇక్కడి రహదారులపై వర్షం నీరు, మురుగు నీరు పొంగి ప్రవహించింది.



జలమయమైన వాజ్‌పేయినగర్ రోడ్డు



నిందితుడి వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ శంకర్‌రెడ్డి

దొంగ అరెస్టు.. బంగారం స్వాధీనం

గాజులరామారం, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : దొంగిలించిన సొత్తును విక్రయించేందుకు యత్నిస్తున్న పాత నేరస్తుడిని సూరారం పోలీసులు పట్టుకుని సొత్తును స్వాధీనం చేసుకున్నారు. బుధవారం సూరారం పోలీస్ స్టేషన్‌లో మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం... సూరారం కాలనీకి చెందిన అంబటి విజయ్‌కుమార్ (22) ఈనెల 4వ తేదీన సూరారం మార్కెట్ రోడ్డులోని దుర్గామాత ఆలయం వద్ద ఉండే కోట అనిల్ కుమార్ ఇంటి తలుపులు తెరిచి ఉండగా గమనించాడు. ఆ ఇంట్లోకి వెళ్లి బంగారం నగలు ఉన్న బ్యాగును దొంగిలించాడు. బాధితుడు అనిల్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించారు. బుధవారం సూరారం ఓం జెండా ప్రాంతంలో దొంగిలించిన సొమ్మును అమ్మడానికి ప్రయత్నిస్తున్న విజయ్‌కుమార్‌ను పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. అతడి వద్ద ఉన్న కవర్‌ను తెరిచి చూడగా, అందులో 5 తులాల 5 గ్రాముల బంగారం ఉంది. పోలీసులు దానిని స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్టు చేశారు. కాగా, విజయ్‌కుమార్ 2017లో దుండిగల్ పీఎస్ పరిధిలో పలు సెల్‌ఫోన్ చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని ఏసీపీ తెలిపారు. ఈ సమావేశంలో సీఐ సుధీర్‌కృష్ణ, డీఐ సతీష్, ఎస్సైలు రాజు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంలో ఎలక్ట్రీషియన్ మృతి



కృష్ణ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... వికారాబాద్ జిల్లా, బొమ్మరాజుగూడెం మండలం మెట్ల గ్రామానికి చెందిన వంపెల్లి కృష్ణ, పూజా దంపతులు 10 ఏళ్ల క్రితం జీవనోపాధి కోసం నగరానికి వలస వచ్చారు. కుత్బుల్లాపూర్‌లోని భగత్‌సింగ్ నగర్‌లో అద్దె ఇంట్లో ఉంటూ, బాచుపల్లిలోని రెడ్డి ల్యాబ్స్‌లో ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. వీరికి రెండేళ్ల పాప ఉంది. బుధవారం రాత్రి డ్యూటీకి వెళ్లిన కృష్ణ ఉదయం ఎలక్ట్రీషియన్ పని చేసేందుకు కొంపల్లిలోని జయదర్శిని ఎన్‌క్లేవ్‌లో ప్రతీక్ అనే వ్యక్తి నిర్మిస్తున్న డూప్లెక్స్ వద్దకు వెళ్లాడు. అక్కడ పని చేస్తున్న సమయంలో విద్యుదాఘాతానికి గురై కిందపడిపోయాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సైబరాబాద్‌లో రెచ్చిపోయిన

చైన్ స్నాచర్స్

● మూడు చోట్ల చోరీకి యత్నం

● ఒకచోట వృద్ధురాలి మెడలో 4.5 తులాల గొలుసు స్నాచింగ్

● కూకట్‌పల్లి వైపు పారిపోయిన దొంగలు

● నలుగురు అంతర్రాష్ట్ర దొంగలుగా పోలీసుల అనుమానం

హైదరాబాద్‌సిటీ/పేట్‌బషీరాబాద్/అల్వాల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధి అల్వాల్, పేట్‌బషీరాబాద్ పరిధుల్లో అంతర్రాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠా రెచ్చిపోయింది. మూడు చోట్ల స్నాచింగ్‌కు యత్నించిన దొంగలు.. రెండు చోట్ల విఫలంగా కాగా, ఒక్కచోట వృద్ధురాలి మెడలో 5 తులాల బంగారు గొలుసును లాక్కెళ్లారు. గొలుసును ఆమెను గట్టిగా పట్టుకోవడంతో అర తులం గొలుసు మాత్రమే మిగిలింది. రంగంలోకి దిగిన పోలీసులు దొంగల కోసం గాలిస్తున్నారు. దొంగల స్నాచింగ్‌కు పాల్పడిన తీరును బట్టి వారు అంతర్రాష్ట్ర దొంగల ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. టెక్నికల్ ఎవిడెన్స్ ఇతర ఆధారాలు సేకరించిన పోలీసులు.. ఈ దొంగల ముఠా నగరంలో రెండు బైక్‌లను చోరీ చేసి వాటిపై తిరుగుతూ.. చోరీలకు పాల్పడినట్లు గుర్తించారు. పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

● అల్వాల్ పంచశీల కాలనీలోని ప్రెసిడెన్సీకాలనీలో బైక్‌పై వచ్చిన స్నాచర్స్ మంగళవారం రాత్రి మహిళల మెడలో నుంచి గోల్డ్‌చైన్ దొంగలించడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. ప్రెసిడెన్సీ కాలనీ రోడ్డు నెంబర్ 4లో నివసించే పద్మ తాను నివసించే ఇంట్లోకి గేటు తీసుకొని వెళ్తుండగా, అప్పటికే అక్కడ మాటువేసిన దొంగలు ఆమె మెడలోని గొలుసును తెంచుకెళ్లేందుకు దాడి చేశాడు. ఆమె అప్రమత్తం కావడంతో మోటారు సైకిల్‌పై పరారయ్యారు. ఆ తర్వాత పంచశీలకాలనీ రోడ్డు నెంబర్-7లో రాధిక అనే మహిళా మెడలో నుంచి కూడా చైన్ అపహరించేందుకు యత్నించి విఫలయ్యాడు. అప్పటికే చైన్ స్నాచర్ తిరుగుతున్నాడని కాలనీల్లో ప్రచారం కావడంతో దొంగ పేట్‌బషీరాబాద్ పీస్ పరిధిలోకి పారిపోయినట్లు గుర్తించారు.



పేట్‌బషీరాబాద్‌లో స్నాచింగ్..

బైక్‌పై వచ్చిన ఇద్దరు దొంగలు సిద్ధి వినాయక అపార్టుమెంట్ వద్ద మంగళవారం రాత్రి ఓ మహిళ మెడలో చైన్ స్నాచింగ్ చేసేందుకు ప్రయత్నించగా కుదరలేదు. బుధవారం ఉదయం కొంపల్లి ఎన్‌సీఎల్ బస్టాప్ వద్ద నిలబడి ఉన్న ప్రియ అనే మహిళ మెడలో నుంచి చైన్‌ను లాగేందుకు దుండగులు ప్రయత్నించి అక్కడ కూడా విఫలమయ్యారు. ఆ తర్వాత ద్విచక్ర వాహనంపై గుండ్ల పోచంపల్లిలోని కేవీఎన్ రెడ్డి కాలనీలో మేరీ ఆస్పత్రి సమీపంలోని సర్వీస్ రోడ్డులో వృద్ధురాలు బాలమణి (60) ఉదయం వాకింగ్ చేస్తుండగా.. మెడలో పుస్తెల తాడును దొంగలు లాగారు. వెంటనే అప్రమత్తమైన ఆమె తాడును గట్టిగా పట్టుకోవడంతో 4.5 తులాల దోచుకెళ్లారు. ఒక అర తులం ఆమె చేతికి చిక్కింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులు 100కు డయల్ ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బోయిన్‌పల్లిలో రెండు బైక్‌లు చోరీ చేసి..

మొత్తం నలుగురు అంతర్రాష్ట్ర దొంగలు నగరానికి వచ్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సోమవారం రాత్రి బోయిన్‌పల్లిలో రెండు బైక్‌లు చోరీ చేసినట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. నలుగురు దొంగలు విడిపోయి ఇద్దరు అల్వాల్ పరిధిలో స్నాచింగ్‌లకు ప్రయత్నించగా.. ఇద్దరు పేట్‌బషీరాబాద్ పరిధిలో స్నాచింగ్‌లకు యత్నించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా.. ఆ తర్వాత దొంగలు కూకట్‌పల్లి, కేపీఎహెచ్‌బీ వైపు వెళ్లినట్లు తెలుస్తోంది. అయితే దొంగలు నగరంలోనే దాక్కున్నారా..? లేక నగరం వదిలి పారిపోయారా..? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీసీటీవీ కెమెరాలను జల్లెడ పడుతున్నారు.



షాపూర్‌నగర్‌లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



రాజీవ్‌గాంధీనగర్‌లో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రజా రజక సేవా సంఘం నాయకులు

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

షాపూర్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ భూమి, భుక్తి, వెట్టిచాకిరి, విముక్తి కోసం నిరంతరం పోరాటం జరిపారని సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. ఆమె పోరాట పటిమ అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సత్యం అధ్యక్షతన షాపూర్‌నగర్ శుభం హోటల్ సెంటర్‌లో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రావుల స్వాతి, పార్టీ సీనియర్ నాయకులు జి. వెంకన్న, కె.శ్రీను, తిమ్మప్ప, బాషా, ఆంజనేయులు, సైదులు, లక్ష్మి, బీరయ్య పాల్గొన్నారు.

మడేలా ప్రజా రజక సంఘం ఆధ్వర్యంలో...

సూరారం డివిజన్ రాజీవ్‌గాంధీనగర్ ధోబీఘాట్‌లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి మడేలా ప్రజా రజక సేవా సంఘం ఆధ్వర్యంలో పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి మణిగొండ శంకర్, సంఘం నాయకులు ఐలమ్మ చేసిన పోరాటాలను స్మరించుకొన్నారు. కార్యక్రమంలో చంద్రం, ఆంజనేయులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బాలికను వేధించిన వ్యక్తికి మూడేళ్ల జైలు



శిక్షపడ్డ కుమార్

జీడిమెట్ల,సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రేమించాలని బాలిక వెంటపడి వేధించిన వ్యక్తికి కూకట్‌పల్లి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు మూడేళ్ల జైలుశిక్ష, రూ.10 వేల జరిమానా విధించింది. జగద్గిరిగుట్ట సీఐ నర్సింహ తెలిపిన వివరాల ప్రకారం... జగద్గిరిగుట్టలోని మహంకాళీనగర్‌కు చెందిన కుమార్ అలియాస్ కురుమూర్తి (32) అదే ప్రాంతానికి చెందిన బాలిక (12) పాఠశాలకు వచ్చివెళ్లే దారిలో రోజూ అడ్డగించి తాను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకోవాలని వేధించేవాడు. దీంతో బాలిక తల్లిదండ్రులు 2018లో జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చే యగా, పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న కూకట్‌పల్లి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు జడ్జి నిందితుడు కుమార్‌కు మూడేళ్ల జైలుశిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.



వెంకటేశ్వర రావును శాలువతో సత్కరించిన భరత్‌సింహారెడ్డి

ఉపాధ్యాయుడికి సత్కారం

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావును బుధవారం బీజేపీ మేడ్చల్ జిల్లా అర్బన్ కార్యదర్శి భరత్ సింహారెడ్డి స్కూల్లో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా భరత్ సింహారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల భవిషత్‌ను తీర్చిదిద్దడంలో వెంకటేశ్వరరావు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఆయనను సత్కరించామన్నారు. అనంతరం భరత్ సింహారెడ్డి పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

రూ.25 లక్షలతో ఉడాయించిన క్యాబ్ డ్రైవర్

బాలానగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ సిటీ యూనియన్ బ్యాంకు మెయిన్ బ్రాంచి నుంచి బాలానగర్ బ్రాంచ్ సిబ్బంది డబ్బులు తెస్తుండగా క్యాబ్ డ్రైవర్ డబ్బుపెట్టెతో ఉడాయించాడు. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ సిటీ యూనియన్ బ్యాంకుకు చెందిన క్లర్క్ నర్సింగ్‌రావు, సెక్యూరిటీ గార్డు నాగేశ్వర్ డబ్బులు తెచ్చేందుకు బుధవారం మధ్యాహ్నం సికింద్రాబాద్ మెయిన్ బ్రాంచికి వెళ్లారు. బ్యాంకు నుంచి రూ.25లక్షల నగదు తీసుకుని బాలానగర్ బ్రాంచ్ వరకు టీఎస్10 యూబీ 4911 నంబరు గల క్యాబ్‌లో వచ్చారు. అయితే బాలానగర్ చేరుకున్న తర్వాత క్యాబ్ డ్రైవర్‌కు డబ్బులు ఇస్తుండగా అతడు డబ్బుపెట్టెతో ఉడాయించాడు.

డబ్బుతో ఉడాయించిన క్యాబ్ డ్రైవర్‌ను బ్యాంకు సెక్యూరిటీ గార్డు నాగేశ్వర్ ఆటోలో బోయినపల్లి వరకు వెంబడించాడు. ఆ తర్వాత కారు కనిపించలేదు. బ్రాంచి మేనేజర్ సందీప్ బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు..

బాలానగర్ బీబీఆర్ పక్కనున్న భారత్ లాడ్జ్ పక్క సందుగుండా నవజీవన్‌నగర్ వైపు కారు వెళ్లిందని, అక్కడి నుంచి బాలానగర్ మెయిన్ రోడ్డు వైపు వచ్చినట్లు సీసీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు గుర్తించారు. కారు నంబరు ప్రకారం క్యాబ్ డ్రైవర్ ఉస్మాన్ అలీ అని తేలినట్లు తెలిసింది. డ్రైవర్‌కు గతంలో నేర చరిత్ర ఉన్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసిన బాలానగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని పట్టుకునేందుకు సీసీఎస్, ఎస్‌వోటీ పోలీసులు కూడా గాలిస్తున్నట్లు సమాచారం.

కాలనీల్లో వీధి కుక్కల బెడద తీవ్రతరం

● ఆందోళనకు గురవుతున్న ప్రజలు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని బాపూనగర్, సంజీవయ్యనగర్, పద్మానగర్ ఫేజ్-1,2, శ్రీరాంనగర్, బాల్‌రెడ్డినగర్, రామకృష్ణానగర్ పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. కాలనీలు, బస్తీల్లోని ఏ రోడ్డుపై చూసినా కుక్కలు గుంపులుగా తిరుగుతూ రోడ్డుపై వచ్చిపోయే వారిని వెంబడిస్తూ భయాందోళనకు గురి చేస్తున్నాయి.

ప్రధానంగా బాపూనగర్ 5వ రోడ్డు, పద్మానగర్ ఫేజ్-2 తెలంగాణ తల్లి చౌరస్తా, రామకృష్ణానగర్‌ల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. దీంతో ఉదయం, సాయంత్రం సమయంలో పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు. చిన్నారులను స్థానికంగా ఉన్న షాపులకు పంపి పాలప్యాకెట్లు, ఏదైనా చిన్న చిన్న వస్తువులను తెప్పించాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి దాపురించిందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత విభాగం అధికారులు స్పందించి కుక్కలను తమ కాలనీలు, బస్తీల నుంచి వేరే ప్రాంతాలకు తరలించాలని ఆయా కాలనీల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



బాపూనగర్‌లో సంచరిస్తున్న కుక్కల గుంపు



కుంగిన జాలీపై ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ హెచ్చరిక కడ్డీలు

కుంగిన వరదనీటి జాలీ.. పొంచి ఉన్న ప్రమాదం

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని శ్రీనివాసనగర్ గణేష్ మెడికల్ షాపు ఎదురుగా వరద నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ఇనుప జాలీ లోపలికి కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. దానిపై నుంచి వాహనాలు వెళ్తే అందులో పడిపోయే ప్రమాదం ఉందని ప్లాస్టిక్ హెచ్చరిక కడ్డీలను ఏర్పాటు చేశారు. వారం రోజులుగా బోర్డులు అలాగే ఉన్నాయని, మరమ్మతులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నడిరోడ్డులో కావడంతో నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. సంబంధిత విభాగం ఉన్నతాధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.



తండా-2లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కను నాటి నీరుపోస్తున్న కమిషనర్ వెంకటేశ్వరనాయక్

మొక్కలను నాటి పరిరక్షించాలి

దుండిగల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని తండా-2లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ బుధవారం వనమహోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల ఖాళీ స్థలంలో నాటిన మొక్కలను పెంచి పెద్దవిగా పెంచే బాధ్యత విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాలలో మొక్కలను నాటి వాటిని పెంచి పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎస్టీ కార్పొరేషన్ ప్రతినిధి నర్సింగ్‌రావు, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ సాత్విక్, వార్డు ఆఫీసర్ సుభాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మహిళా ఆర్పీలు శాంత, మంజుల, జవాన్‌లు ఎల్లయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డ దంపతులు



ప్రమాదానికి గురైన వాహనాలు, గుమిగూడిన స్థానికులు

కారు, బైక్‌ను ఢీకొన్న గూడ్స్ వాహనం

● ఒకరికి గాయాలు.. క్షేమంగా బయటపడ్డ దంపతులు

దుండిగల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపల్ గండి మైసమ్మ చౌరస్తా సమీపంలోని శ్రీరాంనగర్ కాలనీలో గల హెచ్‌పీ పెట్రోల్‌బంక్ మూలమలుపు వద్ద వేగంగా దూసుకువచ్చిన మహీంద్ర గూడ్స్ వాహనం అదుపు తప్పి ముందు వెళ్తున్న కారు, బైక్‌లను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న గోవర్ధన్ అనే వ్యక్తి గాయపడగా, కారులో మల్లారెడ్డి ఆస్పత్రికి చికిత్స కోసం వెళ్తున్న దంపతులు తృటిలో క్షేమంగా బయటపడ్డారు. దుండిగల్ పోలీసుల కథనం ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో సిరిసిల్ల జిల్లాకు చెందిన వేముల భాస్కర్ దంపతులు కారును అద్దెకు తీసుకుని మల్లారెడ్డి ఆస్పత్రికి వస్తున్నారు. మార్గం మధ్యలో హెచ్‌పీ పెట్రోల్ బంక్ ముందు ఎడమవైపు వెనుక నుంచి వేగంగా వచ్చిన మహీంద్రా గూడ్స్ వాహనం అదుపు తప్పి కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు రివర్స్ తిరిగి చెట్లలోకి దూసుకెళ్లింది. అదే సమయంలో బైక్‌లో పెట్రోల్ పోయించుకొనేందుకు వస్తున్న దుండిగల్‌కు చెందిన గోవర్ధన్‌ను వ్యాన్ ఢీకొట్టింది. ఈప్రమాదంలో గోవర్ధన్‌కు స్వల్ప గాయాలు కాగా, కారులో వెళ్తున్న దంపతులు తృటిలో క్షేమంగా ప్రమాదం నుంచి బయటపడ్డారు. స్థానికులు 108కు సమాచారమివ్వగా గోవర్ధన్‌ను ఆస్పత్రికి తరలించారు. దుండిగల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పీఎస్‌కు తరలించగా, డ్రైవర్ పరారీలో ఉన్నాడు. ఈప్రమాదంతో రోడ్డుకు ఇరువైపులా కిలో మీటర్ మేర గంట పాటు ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.